

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 02 నవంబర్ 2025 - పేజీలు 9


మాకు కావాల్సింది గూగుల్ కాదు..

# గిరిజన విద్యార్థులకు గుక్కెడు నీళ్లు

- పెండింగ్లో ఉన్న రూ. 6400 కోట్ల స్కాలర్షిప్ ను విడుదల చేయాలి
- ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో అప్పగిస్తే ఊరుకోం
- కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడి అరికట్టాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు పట్టణంలో బహిరంగ సభ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతా ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న సందర్భంగా 11వ రోజు గుంటూరు పట్టణంలో వందలాదిమంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభను ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శశి అధ్యక్షతన నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వలరాజు,నాసర్ జీ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కుల్లాయిస్వామి ఫణీంద్ర నాగభూషణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల నవ్యశ్రీ కోశాధికారి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి గూగుల్ తీసుకువచ్చామని గొప్పలు చెబుతా ఉంది కానీ

వివరాలు 2లో...

## పల్నాడులో 2.72 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు

ప్రతినెల రూ. 120 కోట్ల పింఛన్ల నగదు పంపిణీ.
ఇరుకుపాలెం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో
పాల్గొన్న కలెక్టర్ కృత్తికా శుక్ల

2లో..

## అతి తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తాం

- జర్నలిస్టుల కుటుంబాలకు ప్రత్యేక రైతుతో వైద్య సేవలు
- ఆధునిక మల్టీ స్పెషాలిటీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ కడియాల శిల్ప
- ఏపీజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సామాన్య, పేద, మధ్య తరగతి వర్గాలకు ఉత్తమమైన కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు వారు వివరించారు. ప్రత్యేకించి జర్నలిస్టులకు అతి తక్కువ రాయితీలతో వైద్యాన్ని అందించనున్నట్లు ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, ఆధునిక మల్టీ స్పెషాలిటీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ కడియాల శిల్ప సింధూర.. డాక్టర్ ప్రత్యూష్ వీర్నాల,

వివరాలు 2లో...



విద్యార్థులూ కలలు కనండి...

## వాటిని సాధించండి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

2లో

# మహావీరుల త్యాగాలను స్మరించుకోవాలి

### కలెక్టర్ కృతిక శుక్ల

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జన్ జాతీయ గౌరవ దివాస్ శనివారం ఘనంగా జరిగింది. బిర్సా ముండా జయంతి, మరియు ఇతర గిరిజన స్వాతంత్ర సమరయోధుల సందర్భంగా స్థానిక నరసరావుపేటలోని గిరిజన సంక్షేమ వసతి గృహం నందు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాల ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఆదివాసీ స్వాతంత్ర్య పోరాటానికి జెండా పట్టిన ధీశాలి బిర్సా ముండా అన్నారు. “మన భూములు, మన జీవనం మన చేతుల్లోనే ఉండాలి” అని నిర్ణయించుకున్నారని తెలిపారు. బిర్సా ముండాను ప్రజలు ప్రేమతో “ధర్తీ ఆభా” అని పిలిచేవారని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి సుబ్బయ్య మరియు గిరిజన నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.తదనంతరం మొక్కలు నాటారు. అధికారులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని



నల్లమడ యూటీ డ్రైన్ ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని, కలెక్టర్ అన్సారీయా, ఎమ్మెల్యే రామాంజనేయులు

**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్:** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కాకుమాను మండలంలో గల రేటూరు, అప్పాపురం గ్రామంలో నీట మునిగిన పంటలు మరియు నల్లమడ డ్రైన్ ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు గారితో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్నవి రెండే ప్రధాన సమస్యల అని అవి ఒకటి గుంటూరు ఛానల్ విస్తరణ. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ సమస్యను గుర్తించి గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించారని, ఆ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. కాగా రెండో సమస్య నల్లమడ డ్రైన్, బాపట్ల, పల్నాడు తదితర ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి డ్రైన్ వాటర్ అంతా ఈ వాగులో వచ్చి కలుస్తున్నదని, ఈ వాగు 22 వేల క్యూసెక్కుల సామర్థ్యం కలిగి ఉన్నదని, అయితే ప్రస్తుత తుఫాను ప్రభావితం వల్ల 42,000 క్యూసెక్కుల వరద నీరు చేరిందని, దీనికి శాశ్వత పరిష్కారం కింద కెనాల్ విస్తరణ చేపట్టడం, బ్లాక్ అయిపోయిన వంతెనలను అందుబాటులోకి తీసుకురావడం ఒకటే పరిష్కార మార్గంగా కనిపిస్తుందని వాటిని త్వరలో చేయనున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ఉన్న ఆర్థిక భారం కారణంగా అన్ని పనులు ఒకే సంవత్సరంలో చేయలేని పరిస్థితి ఉన్నదని, సుమారు నిర్మాణానికి కాబోయే 450 ఎకరాల ల్యాండ్ ఎక్విజేషన్ చేయాల్సిన అవసరం ఉంటుందని, అందులో 120 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా మిగిలిన 300కు పైగా ఎకరాల భూమిని సేకరించాల్సి ఉన్నదని, ప్రస్తుతం భూమి ధరలు పెరిగిన కారణంగా, మరోసారి రివ్యూ చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలియజేసారు. రాబోయే బడ్జెట్లో ఇందుకు సంబంధించిన నిధులు కేటాయింపుల కోసం ప్రయత్నిస్తామని, నల్లమడ డ్రైన్ ప్రస్తుతం పేరుకుపోయిన సిల్ట్ కూడా తొలగించ ప్రయత్నాలు చేస్తామని తెలియజేసారు. అయన వెంట జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పల్నాడులో 2.72 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు



మొదటి పేజీ తరువాయి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 72 వేల మందికి ప్రతినెల రూ. 120 కోట్ల నగదు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ కృత్తికా శుక్ల తెలిపారు. శనివారం ముప్పాళ్ళ మండల పరిధిలోని ఇరికిపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్వయంగా ఇంటింటికి తిరిగి పలువురికి పింఛన్ల ను పంపిణీ చేశారు. వారితో ముఖాముఖిగా మాట్లాడారు. ప్రతినెలా సమయానికి పింఛన్ అందుకుందా లేదా? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సిబ్బంది అందరికీ ఒకరోజు ముందే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పింఛన్ల పంపిణీని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించామన్నారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పామన్నారు. గత నెలలో పింఛన్ పంపిణీ అలసత్వం కారణంగా ఒకరిని సస్పెండ్ చేస్తూ, మరో 70 మందికి షోకాజు నోటీసులు అందించమన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నెలలో ఎలాంటి ఇబ్బందులు తలచకుంతలెత్తకుండా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి పంపిణీ చేయిస్తున్నామన్నారు. ఇంట్లో అందుబాటు లేని వారికి, వారు వచ్చిన తర్వాత సచివాలయం వద్దకు పిలవకుండా ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయమని చెప్పామన్నారు. 10 గంటల లోపు పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించామన్నారు .ఈ సమయానికి 85% పింఛన్ల పంపిణీ పూర్తయిందని వివరించారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ,ఎంపీడీవోలు, తహసిల్దారులు, సిబ్బంది పాల్గొంటున్నారని ఆమె వివరించారు. స్థానిక నాయకుల నుంచి కూడా దేవాలయ భూమి సమస్య , ఆక్రమణలు, స్కూల్ ఆవరణలో సచివాలయ భవనం అర్ధాంతరంగా ఆగిపోయిన విషయాన్ని మా దృష్టికి తెచ్చారన్నారు. వాటిని ప్రభుత్వానికి నివేదించి, సత్వరం పరిష్కారం అయ్యేలాగా చూస్తామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, ఆర్డిఓ రమణ కాంత్ రెడ్డి ,ఎంపీడీవో పి రత్నం, తహసిల్దార్ నగేష్, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ,కూటమి నాయకులు తదితరులున్నారు.

## మాకు కావాల్సింది గూగుల్ కాదు..
# గిరిజన విద్యార్థులకు గుక్కెడు నీళ్లు

మొదటి పేజీ తరువాయి

మారుమూల ప్రాంతమైన పార్వతీపురంలో విద్యార్థులకు నీళ్లు లేక చనిపోతా ఉన్నప్పటికీ నేటికీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గాని, రాష్ట్ర అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడలేదని మండిపడ్డారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింద న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి పేరుతో ప్రైవేట్ , కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 107, 108 జీవోలు తీసుకువస్తే నానా గగ్గోలు పెట్టిన రోజులు గుర్తుకు తెచ్చుకోవాలని హితవు పలికారు. యువగలం పాదయాత్రలో ఆ జీవోలను రద్దు చేస్తాం, పేద విద్యార్థులకు వైద్య విద్యను ఉచితంగా అందజేస్తామన్న నారా లోకేష్ నేడు వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటు కరణ చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల మరణాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నా రు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ రూ. 6400 కోట్ల బకాయిలను విడుదల చేయాలన్నారు. మూతపడిన 4,500 పాఠశాలలను వెంటనే ప్రారంభించాలి కోరారు. ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీనీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేసి విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి కోరారు.ప్రభుత్వ హాస్టల్స్ లో వసతులతో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ఒక జూనియర్ కళాశాలను, నియోజకవర్గంలో ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల బస్సుజాత ముగిసిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల లోకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విద్యార్థులూ కలలు కనండి... వాటిని సాధించండి

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు కలెక్టరేట్ మేజిన్యూస్ :** "కలలు కనండి... వాటిని సాధించండి" అంటూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా విద్యార్థులకు హితబోధ చేశారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా గుంటూరులో గల గిరిజన సంక్షేమ కళాశాల ప్రాంగణంలో "జాతీయ గౌరవ దివాస్" శనివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మమేకమై వారికి స్ఫూర్తిదాయక సూచనలు, సలహాలు అందించారు. చదువు విలువను తెలిపారు. సమాజంలో గౌరవప్రదంగా, నైతిక విలువలతో ఏవిధంగా జీవించాలి, అందుకు ఏవిధంగా బాటలు వేసుకోవాలో సూచించారు. ఇందుకు ధృఢమైన ఆశయం, ఆశయం సాధించాలనే తపన, పట్టుదల, స్థిరమైన నిర్ణయం ఉండాలన్నారు. చదువును యజ్ఞంలా భావించాలని అన్నారు. ఏకాగ్రత కలిగిన మనస్సుతో పాటించాలని సూచించారు. చిన్న వయసులో వివాహం వంటి అంశాలు పట్ల దృష్టి మరల్చరాదని, తల్లిదండ్రులకు బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు తెలియజేయాలని అన్నారు. విద్యార్థిగా చదువుపై మాస్ మాత్రమే దృష్టి సారించాలని చెప్పారు. జీవితంలో ఏం కావాలని అనుకుంటున్నామో ఇప్పుడే విద్యార్థి దశలోనే "విజువలైజేషన్" చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు జీవిత ఆదాయాన్ని విజువలైజేషన్ చేసుకోవడం ద్వారా సంకల్పం మరింత దృఢం అవుతుందని అన్నారు. తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళు మనకు తోడ్పాటును అందిస్తున్నారని, అయితే మనం కూడా మంచి చదువుతో, ఉన్నత హోదాతో తమ కాళ్ళమీద నిలబడి, ఇతరులకు సహాయం చేసే స్థాయిలోకి రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల జీవిత ఆశయాలు అడిగి తెలుసుకున్నారు. ఎయిమ్స్, ఐఐటిలు, ట్రిపుల్ ఐటీలు, జాతీయ స్థాయిలో న్యాయ, వ్యవసాయ, ఉద్యాన తదితర విద్యా సంస్థలు ఉన్నాయని తెలియజేస్తూ వాటిలో ప్రవేశించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పొలాల్లో వెంటనే నీటిని తొలగించాలి

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** వెంగళాయపాలెం, తురకపాలెం, పెదపలకలూరు చిన్న పలకలూరు గ్రామాలలో ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ (సైంటిస్ట్) డాక్టర్ అలజంగి మనోజ్, గుంటూరు రూరల్ మండలం వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ అధిక వర్షాల వలన దెబ్బతిన్న ప్రత్తి పంట లో తీసుకోవలసిన జాగ్రత్తలు/మెళుకువలు గురించి రైతు సోదరులకు వివరించడం జరిగింది. ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ (సైంటిస్ట్ ) మనోజ్ మాట్లాడుతూ.. మొంత ప్రాభావానికి లోనైనా ప్రత్తి పొలాలలో, ఎక్కువగా ఉన్న నీటిని తొలగించాలి. తేమ ఎక్కువగా ఉన్న పొలాల్లో పూత పిందె రాలుట నివారణకు లీటరు నీటికి నాప్తాలిన్ ఎసిటిక్ ఆసిడ్ 10 పిపిఎం 0.25 మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చెయ్యాలి, అధిక తేమ వలన మొక్కలు నేల నుంచి పోషకాలను గ్రహించలేవు కనుక నత్రజని మరియు పొటాష్ పోషక లోపల నివారణకు 19-19-19 లేదా పొటాషియం నైట్రేట్ ను లీటర్ నీటికి 20 గ్రాముల చొప్పున పిచికారి చెయ్యాలి. పైరులో ఆకుమచ్చ లేదా కాయకుళు గమనిస్తే లీటర్ నీటికి క్యాబెండెజిమ్ 3గ్రాములు లేదా కార్బెండిజమ్ ం మాంకోజెబ్ మిశ్రమం 2 గ్రాములు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలి అని వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

## కేసులు పరిష్కారం ప్రధానం




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ న్యాయాధికారుల శిక్షణా కేంద్రం, కాజా గ్రామం, మంగళ గిరి మండలం, గుంటూరు జిల్లా నందు గృహహింస కేసులను పరిష్కరించటం ప్రధానం అంశంగా మధ్యవర్తిత్వంలో ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ జే.కే.మహేశ్వరి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జ్యుడీషియల్ అకాడెమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ ప్రెసిడెంట్ జస్టిస్ రవినాథ్ తిల్హరీ మరియు ఇతర హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు సహా.. అన్ని జిల్లాల జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీల ప్రధాన జిల్లా న్యాయమూర్తులు-కమ్-చైర్మన్స్, ఫ్యామిలీ కోర్టు ప్రిసైడింగ్ అధికారులు, ప్రతి జిల్లా నుండి ఒక అదనపు జిల్లా న్యాయమూర్తి, వాణిజ్య కోర్టులకు అధ్యక్షత వహించే న్యాయ అధికారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ డిప్యూటీ సెక్రటరీ, అన్ని జిల్లాల జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీల కార్యదర్శులు, ప్రతిజిల్లాకు ఒకరు చొప్పున మేజిస్ట్రేట్లు హాజరయ్యారు.

# అతి తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తాం



మొదటి పేజీ తరువాయి

డాక్టర్ పినాక పృథ్వీ, ఏపీజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుఫానుతో పాటు అకాల వర్షాల వలన, ప్రకృతిలో ప్రకృతి సమతుల్యత వలన ఏర్పడిన వాతావరణ పరిస్థితుల కారణంగా ఇక నుండి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. గుంటూరు నగరం అమరావతి రోడ్ లోని ఆధునిక మల్టీ స్పెషాలిటీ క్లినిక్ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, ఆధునిక మల్టీ స్పెషాలిటీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ కడియాల శిల్ప సింధూర, డాక్టర్ ప్రత్యూష్ వీర్నాల, డాక్టర్ పినాక పృథ్వీ, ఏపీజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు హాజరయ్యారు. ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, ఆధునిక మల్టీ స్పెషాలిటీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ కడియాల శిల్ప సింధూర, డాక్టర్ ప్రత్యూష్ వీర్నాల, డాక్టర్ పినాక పృథ్వీ లు మాట్లాడుతూ ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను కొత్తపేటలోని శివాలయం పక్కనే నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ప్రజలకు మరింత చేరువుగా ఉంటూ అతి తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతోనే పేద ప్రజల ప్రయోజనాలకై ఆధునిక మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను అమరావతి రోడ్డు లోని రామ బిల్డింగ్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని వారు వెల్లడించారు.గైనిక్, పల్మనాలజీ.,ఆర్థోపెడిక్ సహా అన్ని విభాగాలలో మంచి సేవలను అందించాలన్న లక్ష్యంతో తాము ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, ఆధునిక మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తపేటలో తమ ఆసుపత్రికి రావడానికి ఇబ్బంది పడే వారికోసం ప్రత్యేకించి అమరావతి రోడ్ నందు మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆరోగ్యశ్రీతో కలిపి అన్ని రకాల ఇన్సూరెన్స్ స్కీములతో వైద్యం చేయించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఏపీజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో మెట్రో పాలిటన్ సిటీగా గుంటూరు నగరం అభివృద్ధి చెందుతున్న సమయంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని, మెరుగైన సేవలను అందించే విధంగా అర్బన్ క్లినిక్ ను ఆధునిక హాస్పిటల్స్ ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ప్రత్యేకించి తమ వద్దకు వస్తున్న పేషెంట్లకు ఆధునిక హాస్పిటల్స్ వైద్యులు పూర్తి స్థాయిలో భరోసాని కల్పిస్తున్న తీరు అభినందనీయమన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు సైతం అతి తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్యాని అందిస్తున్న ఆధునిక హాస్పిటల్స్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలకు అతి తక్కువ ఖర్చుతోనే మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేయగా అందుకు యాజమాన్యం సమ్మతించి పత్రికా ముఖంగానే జర్నలిస్టుల కుటుంబాలకు ప్రత్యేక రాయతీలతో వైద్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ డెవలప్ మెంట్ కో-ఆర్డినేటర్ పంతగాని యోహాన్ బాబు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నాడల్ అధికారికి సీఎం చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా జిఎంసి సేవలను అందించడంలో ప్రతిభ చూపిన నోడల్ అధికారి పఠాన్ కరిముల్లా ఖాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం తమ క్యాంప్ కార్యాలయంలో అభినందించారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కరిముల్లా ఖాన్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్న ప్రశంసాపత్రాన్ని కమిషనర్కి అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ నేపథ్యంలో గుంటూరు నగరంలో వార్డ్ ల వారీగా నోడల్ అధికారులను నియమించామని, వారి ద్వారా నగర ప్రజలకు ముందస్తుగా తుఫాన్ ప్రమాదంపై అవగాహన కల్గించామన్నారు. కరిముల్లా ఖాన్ తో పాటు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విభాగాధిపతులు, నోడల్ అధికారులు, కార్పొరేటర్లు, సచివాలయ కార్యదర్శులు, ప్రజా రోగ్య, ఇంజినీరింగ్ కార్మికుల ను కూడా జిఎంసి నుండి ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

తోకల మనోజ్ S/O రాజా వర్ధన రావు అనే నేను నాగార్జున సాగర్ నుండి మాచర్ల వెళ్తుండగా 8/10/2025 న నేను ప్రయాణం చేస్తున్న బస్సు లో నా Bagను పోగట్టుకున్నాను ఆ Bagలో నా 10th మర్క్స మెమో మరియు Inter మర్క్స మెమో TC ఉన్నాయి కావున ఎవరైనా చుసినచో ఈ నెంబర్ ను సంప్రదించ గలరు. P.No:8309203048

Note: bag colour black and red

# తుఫాను ప్రభావ ప్రాంత ప్రజలకు నగదు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం నంబూరు గ్రామం యానాది కాలనీ దగ్గర పెదకాకాని మండలంలోని 141 కుటుంబాలు 385 మంది లబ్ధిదారులకు,3,85,000/- నగదును, ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావం తగ్గిన మరుసటి రోజే బాధిత కుటుంబాలకు 1600/- రూపాయల విలువగల నిత్యవసర సరుకులు కూడా అందచేయ్యటం జరిగిందని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారిని వెంటనే గుర్తించి, పునరావాస శిబిరాలకు తరలించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. విజయం అంతా ప్రభుత్వ అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎన్నో తుపానులు వచ్చినా, వేలాది ఎకరాల పంట నష్టం జరిగినా ఆయన ఎప్పుడూ పంట చేనులో కాలు పెట్టని వ్యక్తి అని ఆక్షేపించారు. ప్రస్తుతం బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని సమీక్షలు జరిపి తుపాను రావడం ప్రభుత్వ వైఫల్యం వల్లేనని చెప్పడం ఆయన కనీస ఆలోచనా రహితాన్ని చూపుతుందని అన్నారు. తుపానులు ఎవరికీ చెప్పి రావని, వాటిని ఆపడం ప్రభుత్వాల వల్ల లేదా మనుషుల వల్ల సాధ్యం కాదని గుర్తు చేశారూ గత వైకాపా ప్రభుత్వంలో వైకాపా నాయకులు మాటలు మాత్రమే చెప్పేవారు, బాధితులకు సహాయం చేసింది మాత్రం శూన్యం అన్నారు. ఈ కూటమి ప్రభుత్వ యంత్రాంగం మీకోసం పనిచేసే యంత్రాంగా ఉంది మీకు సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకురండి కచ్చితంగా మేము ఎప్పుడూ కూడా మా వంతు సహాయ సహకారాలు మీకు అందజేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



### శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలోని రైలుపేట మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు . సామూహిక సత్యనారాయణ వ్రతంలో 108 మంది దంపతులు వ్రతంలో పాల్గొనగా, ముందుగా స్వామివారికి విచక్షణ పూజ ,కలసారాధన నవగ్రహారాధన, పంచలోహ పాలక పూజ, అష్టదిగ్బాలక పూజ నిర్వహించి అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ప్రారంభించారు . అర్చకులు సాకేత్, వేదాంతం రామచంద్రులు . వేదమంత్రాల నడుమ వ్రతాన్ని జరిపారు . పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**దుగ్గిరాల , మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .మండలంలో 9,6 6. మంది పింఛన్దారులకు మూడు కోట్ల 85 లక్షల 6. వేల రూపాయ లుపంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు ,డిప్యూటీ ఎంపీడీవో కేజీ నెహ్రూ, ఎంపీపీ షేక్ జబీన్, వైస్ ఎంపీపీ మరీదు రామయ్య ,టిడిపి అధ్యక్షురాలు కే . శ్రీ అనిత ఏఎంసీ చైర్మన్ వి. ఝాన్సీరాణి మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, మండల గ్రామాల నాయకులు కార్యకర్తలు పింఛనుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ములకలూరు వద్ద రోడ్డు ప్రమాదం మహిళా మృతి



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట సమీపంలోని ములకలూరు వద్ద శు క్రవారం దురదృష్టకర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన నిషా (25) మరియు విజయవాడకు చెందిన మల్లికా (22) అనే ఇద్దరు మహిళలు స్కూటీపై దేవాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా, ఎదురుగా వచ్చిన టిప్పర్ లారీ ఢీకొట్టింది ఈ ఘటనలో నిషా అక్కడికక్కడే మృతి చెందగా, మల్లికా తీవ్ర గాయాలతో సమీప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు వీరు నరసరావుపేటలో ఈవెంట్స్ పనుల నిమిత్తం గత కొన్ని నెలలుగా అక్కడే నివసిస్తున్నట్లు సమాచారం సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.



## పొట్టి శ్రీరాములు విగ్రహానికి శ్రద్ధాంజలి

**గురజాల మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్నపొట్టి శ్రీరాములు విగ్రహానికి శనివారం పూలమాలలను వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య అధ్యక్షులు చింత శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఏచూరి పద్మావతి శ్రీనివాసరావు, తేలుకుట్ల హనుమంతరావు, అమరలింగేశ్వరరావు, కొట్టే శ్రీనివాసరావు, చిన్ని శ్రీనివాసరావు, ఆదినారాయణ దత్తు, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు



**గురజాలమేజర్ న్యూస్:** గురజాల పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ పాత పార్టేశ్వరి అమ్మవారి ఆలయ పాలకమండలి చైర్మన్ పెరుమాళ్ళ ప్రభాకర్ రావు కుమార్తె సుస్మిత. హరికృష్ణల వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, మరియు పొత్తూరి శివనాగు, గురజాల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల పిచ్చయ్య గుప్తా, వివిధ హోదాల్లో ఉన్నటువంటి కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



### ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న

## తెలుగుదేశం పార్టీ నాయకులు

**దుగ్గిరాల , మేజర్ న్యూస్** దుగ్గిరాల గ్రామంలో ఇటీవల తుఫాను కారణంగా ఏర్పాటుచేసిన మూడు పునరావాస శిబిరాలలో భోజన వసతులు కల్పించి ఆదుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు బాధితులకు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర ఐటీ హెచ్ఆర్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఆర్టిజిఎస్ మంత్రివర్యులు నారా లోకేష్ సూచనలతో తుఫాను బాధితుల సహాయార్థం కుటుంబాలకు పంపించినటువంటి ఆర్థిక సహాయంను దుగ్గిరాల విఆర్ఓ కొచ్చర్ల అనిల్ సహాయంతో బాధితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ఏఎంసి చైర్మన్ వి ఝాన్సీ రాణి మంగళగిరి నియోజకవర్గ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు గద్దె శ్రీనివాస్ పిఎసిఎస్ డైరెక్టర్ పఠాన్ జున్ను ఖాన్ దేవరపల్లి చంటి పి హర్షవర్ధన్ బి బాలు షేక్ ఫిరోజ్ షేక్ కరిముల్లా డి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలదండ వేసి జ్ఞాపకాలు నెరవేర్చారు. అనంతరం నరసరావుపేట శివుని బొమ్మ దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పొట్టి శ్రీరాములు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 1952 అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. 56 రోజుల పాటు అంటే డిసెంబర్ 15, 1952 వరకు ఆ దీక్ష కొనసాగింది. ఆ సమయంలో ఆయన శరీర బరువు 20 కిలోలకు పడిపోయింది. చివరికి మద్రాసు (ప్రస్తుత చెన్నై) ఆయన నివాసంలో ఆత్మార్పణ చేశారు. ఈ త్యాగం వల్లే 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షలో 56వ రోజు ముగిసిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. ఇది తెలుగు జాతి చరిత్రలో అక్షరాలతో లిఖించిన మహోన్నత త్యాగం. ఆయన ఆశయాలను కాపాడుకుంటూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలి" అని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 1946 నుంచి 1948 మధ్యకాలంలో హరిజనులకు ఆలయ ప్రవేశం కోసం మూడుసార్లు నిరాహార దీక్ష చేసి హరిజనోద్ధరణకు పాటుపడ్డారు. ఇలాగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొట్టి శ్రీరాములు సేవా సమితి సభ్యులు ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో దాదాపు 100 మంది పాఠశాల విద్యార్థులకు పెన్నులు, బుక్స్ పంపిణీ చేశారు..



### ఘనంగా దుగ్గిరాలలో

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శనివారం దుగ్గిరాల్లో ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు .తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కె. శ్రీ అనిత అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల లువేసి నివాళులర్పించారు .మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపీపీ షేక్ జబీన్ పూలమాల లువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వి .ఝాన్సీరాణి, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీ కృష్ణ ప్రసాద్ ,డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, కార్యాలయం ఏవో చంద్రమోహన్, వై. శివయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాహనాల ప్రారంభోత్సవం

## అభివృద్ధిలో దూసుకుపోతున్న నరసరావుపేట మున్సిపాలిటీ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో శనివారం మునిసిపాలిటీకి సంబంధించిన రూ. 57 లక్షల మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నుంచి కొనుగోలు చేసిన నూతన వాహనాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై, మున్సిపల్ అభివృద్ధికి మరో మైలురాయిని నిర్మించారు. కార్యక్రమంలో ప్రారంభించిన వాహనాల్లో శానిటేషన్ ట్రాక్టర్ మరియు డోజర్ సెట్ (మొత్తం 17 లక్షల రూపాయల విలువతో) మరియు కొత్త జేసీబీ (40 లక్షల రూపాయల విలువతో) ఉన్నాయి. ఈ వాహనాలు మున్సిపల్ పరిధిలో శుభ్రత, రోడ్డు రక్షణ, మరియు అభివృద్ధి పనులకు గణనీయంగా ఉపయోగపడతాయని డాక్టర్ అరవింద బాబు ప్రసంగంలో చెప్పారు. "నరసరావుపేట ప్రజల సౌకర్యం మరియు శుభ్రత కోసం ఈ వాహనాలు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డిఈ, స్థానిక నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ




ప్రారంభోత్సవం ద్వారా నరసరావుపేట మున్సిపాలిటీ శుభ్రతా మరియు అభివృద్ధి పనుల్లో మరింత దృఢంగా ముందుకు సాగుతుందని, డాక్టర్ అరవింద బాబు నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత పరిశుభ్రంగా మారుతుందని స్థానికులు అంటున్నారు.

# ఎన్టీఆర్ భరోసా.. దేశంలో అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పేదల ఆత్మగౌరవం, సాధికారత, ఆర్థిక భద్రతే లక్ష్యంగా సామాజిక పింఛన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తుందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు . శనివారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి స్వయంగా ఆయన పింఛన్లను పంపిణీ చేశారు. వృద్ధులను, వికలాంగులను పలకరించారు ,పరామర్శించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగే ఆరా తీశారు. వారి సమాధానం మేరకు సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు తోడ్పడే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నెలా స్వయంగా పాల్గొంటున్నానన్నారు.. ఇలా పేదల సేవలో భాగస్వామి అవుతుంటే ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. వృద్ధులకు.రూ.4 వేల వరకు పెంచుతూ వచ్చి అందరికీ భరోసా కల్పించా మన్నారు. ఆయనతోపాటు నాయకులు దరువూరి నాగేశ్వరరావు ,మున్సిపల్ మాజీ చైర్మన్ యెల్లినేడి రామస్వామి ,వార్డు నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

# భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదల జీవితాల్లో నిజమైన భరోసాను అందిస్తున్నాయని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు.వినుకొండ పట్టణంలోని 15వ వార్డ్ శాలివాహన నగర్లో మరియు నూజెండ్ల మండలం వి.అప్పాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పలువురు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మరియు ఇతర అర్హులకు ఆయన స్వయంగా పెన్షన్లు అందజేశారు.చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ,సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పట్ల రాజీలేని కట్టుబాటుతో పనిచేస్తోంది. ప్రజల కోసం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలన్నీ అమలులోకి వస్తున్నాయి. పేద ప్రజల జీవనోన్నతే ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు.ఏ అర్హులకు అన్యాయం జరగకుండా పారదర్శక వ్యవస్థ ద్వారా పెన్షన్లు అందజేయబడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. డీసీసీబీ చైర్మన్ శ్రీ మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక పెన్షన్ల పెంపు, సక్రమ పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం (నవంబర్ 1) ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గంలోని మూడు వార్డులలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మొదటగా 19వ వార్డు ప్రశాంతి నగర్, తర్వాత 21వ వార్డు రామిరెడ్డి పేట, చివరగా 23వ వార్డు నవోదయ నగర్లలో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు ప్రతి వార్డులోనూ ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుని, పెన్షన్ మొత్తాన్ని తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అనుకూలంగా స్థానిక ప్రజల నుంచి ఆదరణ లభించింది. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఇద్దరు నాయకులు కలిసి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అంతేకాకుండా స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో సామాజిక పెన్షన్ల పెంపు ప్రధానమైనది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సమర్థవంతంగా కొనసాగుతోంది. పెన్షన్లు పెంచి, అర్హులందరికీ నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు లబ్ధిదారుల స్పందన పెన్షన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రభుత్వం మా ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మా సమస్యలు వింటున్నారు" అని ఒక లబ్ధిదారురాలు ఆనందం వ్యక్తం చేసింది.



# మోడల్ అమృత్ సరోవర్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మోడల్ అమృత్ సరోవర్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశించారు. గుంటూరు రూరల్ మండలం వెంగళయపాలెంలో ఉన్న ఊర చెరువును మోడల్ అమృత్ సరోవర్ అభివృద్ధి పనుల కింద చేపట్టారు. ఈ పనులను శనివారం కృష్ణ తేజ ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులు వారం రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాస్, సర్పంచ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కలిసిన సామాజిక ఉద్యమ నేత అట్లూరి విజయ్ కుమార్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**పల్నాడు జిల్లా తొలి మహిళా కలెక్టర్ కృతికాశుక్లాను నేషనల్ దళిత క్రిస్టియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు,అమ్మ ఫౌండేషన్ చైర్మన్ అట్లూరి విజయకుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకి సంబంధించిన సమస్యలను, మరియు దళిత క్రైస్తవులు ఎదురుకుంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అమ్మ పౌండేషన్ ద్వారా గత 20 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో చేసిన సేవలను కలెక్టర్ కి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ సీనియర్ అడ్వకేట్ రవికుమార్ చేసిన సేవలకు కలెక్టర్ అభినందించారు.



# ఇద్దరు దొంగలు అరెస్ట్

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 27వ తేదీ రాత్రి ఆటోనగర్ లోని %ఎ=జ% (హైదరాబాద్ రేసింగ్ క్లబ్) వద్ద ఉన్న సేఫ్ లాకర్ను పగలగొట్టి రూ.4,31,691 నగదు దొంగిలించిన ఇద్దరు నిందితులు సయ్యద్ ఖాజా దిలీప్ లను పెదకాకాని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఆటో, రూ. 3 లక్షల నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఈ మేరకు పెదకాకాని సీఐ నారాయణస్వామి శనివారం తెలిపారు. సయ్యద్ ఖాజాపై పాత గుంటూరు %ూా% పరిధిలో 379 %ూాజ% మరియు 324 %ూాజ% సెక్షన్ల కింద కేసులు ఉన్నట్లు తెలిపారు ఇన్స్పెక్టర్ %ూా%. నారాయణ స్వామి నాయకత్వంలో హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు,సుబ్బారావు, కానిస్టేబుల్స్ సుధాకర్, శ్రీనివాసులు, ఇర్ఫాన్‌లు ఈ కేసును తొలగించిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# రైతులకు డ్రోన్ల పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





**వినుకొండ మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వినుకొండ నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమం నూజెండ్ల గ్రామంలో శనివారం నిర్వహించబడింది. కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతుల వినియోగం కోసం అత్యాధునిక వ్యవసాయ డ్రోన్లను జీవీ రైతులకు పంపిణీ చేశారు. ఈ డ్రోన్లు క్రిమి సంహారక మందుల మరియు ఎరువుల పిచికారీని వేగంగా, తక్కువ ఖర్చుతో, సమర్థవంతంగా చేయగలవని ఆయన తెలిపారు. చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక సాంకేతికతను స్వీకరించాలి. శ్రమను తగ్గించి, ఉత్పత్తి , దిగుబడిని పెంచడంలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. వ్యవసాయానికి గౌరవం తీసుకురావడం, రైతు ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ సంకల్పం" అని అన్నారు..కార్యక్రమం అనంతరం జీవీ , ల్గ్రామ పొలంలో రైతులతో కలిసి స్వయంగా వరి నాటు వేశారు, వారి సమస్యలను, అవసరాలను తెలుసుకున్నారు. ఆయన రైతులతో స్నేహపూర్వకంగా మమేకమవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య :** నగరపాలక సంస్థ పరిధిలోని పెన్షనర్లకు ఉదయం 6 గంటల నుండే వారి ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని, పంపిణీలో నిర్లక్ష్యంగా ఉన్న 56, 27 వార్డ్ సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులు టి.రాజాబాబు, సిహెచ్.విజయలక్ష్మీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం స్థానిక కావేరి నగర్ లో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీలో కమిషనర్ పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గుంటూరు నగరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా పెన్షనర్ల ఇంటి వద్దనే అందిస్తున్నామన్నారు. నగరంలోని 206 వార్డ్ సచివాలయాల పరిధిలో వృద్ధాప్య, వికలాంగులు, ఒంటరి మహిళా వంటి 27 కేటగిరిలు వారీగా ఉన్న 57,855 మంది పెన్షనర్లకు రూ.25,35,40,000లను వారి ఇంటి వద్దనే 1632 మంది వార్డ్ సచివాలయ కార్యదర్శుల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ ల పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణకు 57 మంది నోడల్ అధికారులను నియమించి, ప్రతి గంటకు రిపోర్ట్ తీసుకొని, పించన్ల పంపిణీ వేగవంతంకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. శనివారం నాటికి 95 శాతం పంపిణీ జరిగిందన్నారు.

# ముటుకూరు గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం

**దుర్గి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలోనిముటుకూరు గ్రామంలో ప్రభుత్వ పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య ప్రధాన అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పింఛన్ పథకాలు అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తోందని తెలిపారు. పింఛన్ పంపిణీని పారదర్శకంగా, సమయానికి అందించేలా అధికారులు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బూత్ ఇన్చార్జిలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి: పులి శ్రీనివాసులు





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో ఏఈల వారీగా ప్రజలకు త్రాగునీటి సరఫరా, డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా ఉండేలా మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రజల నుండి అందే ఫిర్యాదులను సానుకూల ధోరణితో అర్థం చేసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కమిషనర్ కావేరి నగర్, కెవిపి కాలనీ మెయిన్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ లోని శ్రీరాం నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో నేరుగా పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా త్రాగునీటి సరఫరా అన్ని ప్రాంతాలకు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల స్థానిక సమస్యలపై ప్రజల వినతులను సానుకూలంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కావేరి నగర్ లో ప్రజలు త్రాగునీటి సరఫరా సమస్య పరిష్కారానికి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, పైప్ లైన్ ఏర్పాటుకు కమిషనర్ నేరుగా పైప్ లైన్ రావడానికి ప్రైవేట్ స్థల యజమానితో మాట్లాడి ఒప్పించారు. రోజువారీ చెత్త సేకరణపై ఫిర్యాదులను పరిశీలించి, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ ప్రతి రోజు జరగాలని, అందుకు తగిన సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఖాళీ స్థల యజమానులను గుర్తించి శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలని ప్రజారోగ్య కార్యదర్శులను ఆదేశించారు. కావేరి నగర్ మెయిన్ రోడ్ గోతులతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉండడం గమనించి, తక్షణం చిప్స్ డస్ట్ తో సరిచేయాలని ఏఈని ఆదేశించారు. అనంతరం ఇన్నర్ రింగ్ రోడ్ లోని పలు ప్రాంతాలను పరిశీలించి, నూతన రోడ్ నిర్మాణంకు ముందే తప్పనిసరిగా డ్రైన్ నిర్మాణం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ రమేష్ బాబు, ఎస్ఎస్ అంగడి రాజేష్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మోడల్ అమృత్ సరోవర్
# అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మోడల్ అమృత్ సరోవర్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశించారు. గుంటూరు రూరల్ మండలం వెంగళయపాలెంలో ఉన్న ఊర చెరువును మోడల్ అమృత్ సరోవర్ అభివృద్ధి పనుల కింద చేపట్టారు. ఈ పనులను శనివారం కృష్ణ తేజ ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులు వారం రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాస్, సర్పంచ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ తొక్కిసలాటపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏ పి టి ఎస్ ఛైర్మన్ మన్నవ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ టెక్నాలజీస్ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తొక్కిసలాట ఘటనలో గాయపడిన భక్తులు త్వరగా కోలుకోవాలని, ఇలాంటి ఘటన జరగటం బాధాకరమన్నారు. తుపానులో ముందస్తు ప్రణాళిక ద్వారా ఎక్కువ ప్రాణ నష్టం లేకుండా చూడగలిగామని.. తొక్కిసలాటలో ఇంతమంది మృతి చెందటం బాధాకరం. దుర్ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ప్రైవేటు వ్యక్తి నిర్మించిన ఆలయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకోవటం విచారకరం. ముందుగానే పోలీసులకు చెప్పి ఉంటే భక్తులను క్యూలైన్లలో నియంత్రించేందుకు అవకాశం ఉండేది. ప్రతీ ఒక్కరి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొందరు ప్రైవేటు వ్యక్తులు ఈ తరహా చర్యలతో తొక్కిసలాట లాంటి దుర్ఘటనలకు పాల్పడుతున్నారని అనుమానం కలుగుతుంది. ఈ ఘటనకు కారకులైన వారిపై సీరియస్ గా వ్యవహరిస్తామని.. ప్రభుత్వం తక్షణం వారిపై చర్యలు తీసుకుంటుంది అని మన్నవ మోహన కృష్ణ అన్నారు.



## అమరజీవి త్యాగం..
# నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించిన శాసన సభ్యులు కన్నా

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అని అయిన మహా పురుషుడు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు , ఆర్యవైశ్య నాయకులు పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులుతో కలిసి కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్, అల్లడి అన్నమ్మ, పాముల ఆదెమ్మ ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కాకుమాను మండల కేంద్రంలో శనివారం కేంద్ర మంత్రి, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వివిధ విభాగాల పింఛనుదారులకు పంపిణీ చేశారు. వారితో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను అందిస్తుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో మొత్తం 2,56,904 మంది పింఛనుదారులకు రూ.111.34 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. జిల్లా మొత్తం పింఛన్లలో వృద్ధాప్యపు పింఛన్లు 1,18,174,



వితంతువులు 70,112, చేనేతకారులు 3,862, గీతకార్మికులు 443, మత్స్యకారులు 570, ఒంటరి మహి ళలు 11,330, చర్మకారులు 876, హిజ్రాలు 67, హెచ్.ఐ.వి బాధితులు 2,614, కళాకారులు 77, డప్పు కళాకారులు 854, దివ్యాంగులు 24,835, వైద్య సంబంధిత పింఛను దారులు 1,667, సైనిక సంక్షేమం 28, అభయహస్తం 3,994, అమరా వతి భూముల సంబంధిత 17,401 పింఛన్లు పంపిణీ ఉన్నాయి.

**వరద బాధితులకు 3 వేలు సహాయం**

తుఫాను బాధితులకు రూ. 3 వేలు ఆర్థిక సహాయంను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, తహసీల్దార్ వెంకట స్వామి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యువ కీర్తి, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో తురకపాలెం, పెదపలకలూరు, పునరావాస కేంద్రాల్లో నివాసం ఉన్న బాధితులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేయనున్న నగదు పంపిణీ ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు చేతుల మీదుగా శనివారం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం తుఫాను తీవ్రతను ముందుగానే గ్రహించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారన్నారు. ప్రాణం నష్టం జరగకుండా, పశువుల ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోగలిగామని అదే విధంగా సహాయ కేంద్రాలలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో వారికి ఎల్లవేళలా ఆహారం, త్రాగునీరు ఎక్కడ లోటు లేకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. నేడు మూడు రోజులలోనే సహాయ కేంద్రాల్లో ఉన్న పేదలకు నగదు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. పేదల కోసం చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో అందరూ కూడా ఈ ప్రభుత్వాన్ని బలపరచాలి అన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు వెన్నుదన్నుగా ఎమ్మెల్యే జూలకంటి..!




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** టిడిపి సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శనివారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు టిడిపి కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ భీమా పథకం కింద ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున చెక్కులను ఆయన అందజేశారు. మాచర్ల పట్టణం 10వ వార్డుకు చెందిన అన్నెబోయిన అమర లింగం (42), 9వ వార్డుకు చెందిన షేక్ జిలాని భాష (32) రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం పొందగా, వారి కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, **"పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబాలకు టిడిపి ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుంది. కార్యకర్తల సేవలకు విలువనిచ్చే పార్టీ మన టిడిపి"** అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, పట్టణ మైనార్టీ నాయకులు మరియు స్థానిక టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు ఎమ్మెస్ నాగేశ్వరరావును పరామర్శించిన ఏపీడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు



**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గ సాక్షి పేపర్ ఇన్‌చార్జి, ఏపీడబ్ల్యూజే యూనియన్ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సంగతి తెలిసిందే. ఆయన ఆరోగ్యం కుదుటపడిన అనంతరం ఇంటికి డిశ్చార్జ్ అయిన సందర్భంగా ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ, రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, ఐజేయూ నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు నాగరాజు, మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, శేషు, శ్రీకాంత్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు నరసరాజు, మాగులూరి రాంబాబు, పటాన్ జాన్ ఖాన్, పాపారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, పల్నాడు జానీ, అక్బర్ జానీ, చంద్రారెడ్డి, పగిడిపల్లి విజయ్, ఓరుగంటి చెన్నకేశవరావు, గట్ల కోటిరెడ్డి తదితర మీడియా మిత్రులు కలిసి నాగేశ్వరరావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ, ఏపీడబ్ల్యూజే యూనియన్ అభివృద్ధి కోసం, తోటి జర్నలిస్టుల హితాన్ని కాపాడడంలో ఎమ్మెస్ నాగేశ్వరరావు విశేష సేవలు అందించారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు. రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావుకు ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు, సలహాలు అందజేశారు. మాచర్ల ఏపీడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో మీడియా మిత్రులు ఏర్పాటు చేసిన 77620 క్యాష్ ను ఎమ్మెస్ నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, యూనియన్ నాయకులు అందజేశారు.

## నాగేండ్ల రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన యరపతినేని శ్రీనివాసరావు



**గురజాల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం గుర జాల మండలం మాడుగుల గ్రామం నందు ఇటీవల మరణించిన నాగేండ్ల రామయ్య (ఐటీ ఉద్యోగి నాదెండ్ల నాగేశ్వరరావు తండ్రి) చిత్రపటానికి గురజాల శాసనసభ్యులు యరపతినే ని శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్ పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

## అన్నా క్యాంటీన్ లపై ఉక్కు పాదం మోపుతున్న కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పనలో జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం చుట్టగుంట దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. అన్నా క్యాంటీన్ల పరిసరాల శుభ్రత వంట తీరిని ప్రజల నుంచి అడిగి తెలుసుకున్న ఆయనను ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్న తీరును ప్రజలు అభినందిస్తున్నారు. అన్న క్యాంటీన్ల తీరుపై ఉక్కు పాదం మోపుతున్న కమిషనర్ విషయంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారికి ఏ ఇబ్బంది లేకుండా లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటు, ఎక్కడైనా మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. పరిసరాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలన్నారు. ఈగలు, ఇతర క్రిమి కీటాకాలు రాకుండా డిస్ ఇన్ఫెక్షన్ చర్యలను మలేరియా సిబ్బంది చేపట్టాలన్నారు. అలాగే ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, సమయ పట్టిక కనిపించేలా బోర్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

## పేదల ఆరోగ్యానికి ఆసరా సీఎం సహాయ నిధి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పేదల ఆరోగ్య రక్షణకు సీఎం సహాయ నిధి పెద్ద మద్దతుగా నిలుస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సాధారణ ప్రజలు తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్నప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా మారింది. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ. 26 లక్షల 80 వేలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీల నాయకులు, వెల్దుర్తి మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లచ్చన్న గుడిపూడి ఎంపీపీ స్కూల్లో గ్యాస్ లీకై చెలరేగిన మంటలు

**ఎవరికీ ప్రమాదం లేదన్న జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలోని తాడికొండ మండలములోని లచ్చన్న గుడిపూడి లో ఉన్న ఎంపీపీ స్కూల్లో శనివారము ఉదయము సుమారు 11 గంటల సమయంలో మంటలు చెదరేగాయి. ఈ హఠాత్ పరిణామానికి పాఠశాల నందు మధ్యాహ్న బడి భోజనము వండుతున్న సమయంలో ఈ ప్రమాద సంఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారిని సి వి రేణుకకు వివరించారు. కిచెన్ నందు గ్యాస్ సిలెండర్ నుండి పైపు ద్వారా గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు ఎగిసి పడడంతో అక్కడే ఉన్న ఉపాధ్యాయులు స్పందించి వెంటనే కుక్, హేల్పర్ అయిన సంతోషమ్మని సురక్షితముగా బయటకు తీసుకురావడం జరిగినదని తెలిపారు. ఈ విషయము విన్న వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక, అసిస్టెంట్ డైరెక్టర్, ఎండిఎం, మండల విద్యాశాఖాధికారులు తాడికొండ ఎం.ఈ.ఓ లు అందరూ పాఠశాలను సందర్శించి ఘటన జరిగిన వివరాలను కూలంకషంగా అడిగి తెలుసుకుని పరిసరాలను పరిశీలించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. సదరు పాఠశాల నందు సిలెండర్ రెగ్యులేటర్ పైపు రెండు రోజుల క్రింది మార్చడం వలన, ఒకవైపు సరిగా బిగించనందున మంటలు ఎగిసి పడినవని గమనించినట్లు వారు తెలిపారు. సదరు స్కూల్ నందు విద్యార్థులకు గాని, వంట చేయు వారికి గాని, ఉపాధ్యాయులకు గాని ఎటువంటి ప్రమాదం జరగలేదని, అందరు సురక్షితముగా ఉన్నారని తెలిపారు. తదుపరి జిల్లా విద్యాశాఖాధికారి, గుంటూరు వారు తాడికొండ మండలములోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కూడా సందర్శించి పిల్లల అభ్యాసన సామార్థ్యాలను పరిశీలించినట్లు వారు తెలిపారు.

## కేంద్ర మంత్రి పెమాసానిని అడ్డుకున్న పెదనందిపాడు ప్రజలు

**మా వార్డ్ కీ రోడ్ వేయండి సార్ -పెమ్మసాని ని అడ్డుకున్న 1వ వార్డ్ ప్రజలు**

**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** పెదనందిపాడు లో దశాబ్ద కాలం నుంచి మురికి నీళ్లలో నడుస్తున్న 1వ వార్డ్ ప్రజలు శనివారం అప్పాపురం గ్రామంలో నల్లమడ వాగుకు గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించడానికి వెళుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని పెదనందిపాడు వద్దకు రాగానే గ్రామస్తులు అడ్డుకున్నారు దశాబ్ద కాలం నుంచి మురుగునీటిలో ప్రయాణం సాగిస్తున్నామని ఇప్పటికైనా మా బాధలు పట్టించుకోని మాకు వేయాలంటూ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు కీ ప్రజలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ రోడ్డు ను సర్వే చేసి త్వరలో కొత్త రోడ్డు వేయిస్తామని ప్రజలకు తెలియజేసి అక్కడి నుండి వెళ్లి పోయారు.

## దుర్గిలో ఘనంగా ఆంధ్రవతరణ దినోత్సవం




**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రంలో ఆంధ్రవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన అమరుడు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక పెద్దలు, సంఘ ప్రతినిధులు, సాంస్కృతిక సంఘాల నాయకులు తెలుగు ప్రజల ఐక్యత, భాషా గౌరవం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని స్మరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ – ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీరాములు గారి ఆత్మత్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, యువతరం ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు, విద్యావేత్తలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

# బిల్లుల పేమెంట్ పై అపోహాలవద్దు – కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** నగరంలో టెండర్ ఆమోదం పొందిన అభివృద్ధి పనులను నిర్దేశిత ఎస్టిమేట్ మేరకే కాంట్రాక్టర్లు చేపట్టాలని, ప్రజలకు అసౌకర్యం కల్గకుండా ప్రారంభించిన పనులను పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని, 2 నెలల్లో నిధి పోర్టల్ ద్వారా కాంట్రాక్టర్ల బిల్లులు అధిక మొత్తంలో చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నామని, బిల్లుల పేమెంట్ పై అపోహాలకు గురికావద్దని, పూర్తీ పారదర్శక విధానంలో చెల్లిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబందించి తమ నుండి ఆమోదం పొందిన టెండర్లకు వర్క్ ఆర్డర్ లు ఇచ్చి, క్షేత్ర స్థాయిలో చేయించడంలో కాంట్రాక్టర్లతో ఇంజినీరింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్లది కీలకమైన పాత్ర అని, వారు పూర్తి చేసిన అభివృద్ధి పనులకు డిశంబర్ నాటికి చెల్లించడానికి చర్యలు సుకుంటున్నామన్నారు. నూరు శాతం పూర్తి చేసిన పనులను ఎం.బుక్ రికార్డ్, బిల్లులు నిధి పోర్టల్లో అప్ లోడ్ చేయడంలో నిర్లక్ష్యంగా ఉండే ఏఈలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి పనులను వేగంగా పూర్తీ చేయాలన్నారు. మార్చి 2025 మార్చి నాటికి వర్క్ ఆర్డర్ పొంది పనులు ప్రారంభించని పనులను నిర్దేశిత విధానం ద్వారా నోటీసులు ఇచ్చి రద్దు చేయాలని ఏఈలను ఆదేశించారు. అలాగే క్షేత్ర స్థాయిలో నూతన రోడ్ల నిర్మాణంకు ముందు డ్రైన్ నిర్మాణం చేయాలని, డ్రైన్ లేకుండా రోడ్లు నిర్మాణం చేయవద్దని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, వేణు గోపాల్, విష్ణు, కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు కొండా రమేష్, డిఈఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఘటనపై దిగ్భ్రాంతి చెందిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి




**వినుకొండ మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రార్థించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట ఘటన బాధాకరమని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరాగం కాకుండా చూడాలని ఆయన కోరారు. చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని ఆయన తెలిపారు.

## కోటేశ్వరరావు సేవలు అభినందనీయం




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం డ్రైవర్ గా కోటేశ్వరరావు అందించిన సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మైనేని బాల కోటేశ్వర రావు స్వచ్ఛంద పదవీ విరమణ సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు దంపతులను సీఈఓ తో పాటు పలువురు ఘనంగా సత్కరించారు. ఆయన శేష జీవితం ప్రశాంతంగా సాగిపోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయం సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముటుకూరు గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో ప్రభుత్వ పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య ప్రధాన అతిథిగా పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పింఛన్ పథకాలు అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తోందని తెలిపారు. పింఛన్ పంపిణీని పారదర్శకంగా, సమయానికి అందించేలా అధికారులు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బూత్ ఇన్చార్జిలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి ఎకరాకు ప్రభుత్వ పరిహారం అందుతుంది

❖రైతుల వాస్తవ పరిస్థితిని తెలుసుకుని సి.సి.ఐ పనిచేయాలి

❖తుఫాను వల్ల 89 వేల హెక్టార్ ల పంట నీట మునిగింది



కేంద్ర మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్, జిల్లా కలెక్టర్ ల భరోసా..

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రైతు పక్షపాతిగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) పనిచేయాలని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. పత్తి కొనుగోలుపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులుతో కలసి సంబంధిత అధికారులతో శనివారం మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సి.సి.ఐ వ్యవహరించాల న్నారు. పత్తిని ఆరవేసుకునే సదుపాయం రైతుకు లేదని, రైతుల జీవన శైలిని దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజక వర్గం కాకుమాను మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందన్నారు. ఉద్యాన పంటలు, వ్యవసాయ పంటలు, పత్తి పంట తుఫానుకు బాగా గురి అయిందన్నారు. అరటి, పసుపు పంటలకు హెక్టార్ కు రూ.35 వేలు చొప్పున ఖర్చు అవుతుందన్నారు. 2500 ఎకరాల్లో వరి నీట మునిగిందన్నారు. తుఫాను వలన వచ్చిన వరదలకు 89 వేల హెక్టార్ లు పంట నీట మునిగిందని, శుక్రవారం నాటికి 2,500 హెక్టార్ లు నీట మునిగి ఉండగా, శనివారం నాటికి 15 వందల హెక్టార్ లు నీట మునిగి ఉందన్నారు. రైతులకు అన్యాయం జరగకుండా త్వరితగతిన పంట నష్ట అంచనాలు తయారు చేయించడం జరుగుతోందని చెప్పారు. పత్తి, మిరప, కూరగాయలు వంటి అన్ని ఉద్యాన, వ్యవసాయ పంటలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, కౌలు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పత్తికి రూ.8110 లు మద్దతు ధర ప్రకటించడం జరిగిందన్నారు. పత్తి కొనుగోలులో ఏర్పడుతున్న సాంకేతిక అవరోధాలు అధిగమించి కొనుగోలు జరిగేటట్లు అధికారులకు సూచనలు చేయడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) జనరల్ మేనేజర్ రాజేంద్ర షా, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# 10 కోట్లతో జిజిహెచ్ నందు నూతన భవన నిర్మాణం



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** స్థానిక జిజిహె చ్ ఆసుపత్రిలో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆర్థో మరియు ట్రామా బ్లాక్ నిర్మాణానికి డా. పెమ్మసాని చొరవతో ముందుకొచ్చిన దాతలు షఫీక్ ఖాన్ , ఆయన తండ్రి అజీజ్ ఉల్లా ఖాన్ పేరున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ఎం ఓ యు చేసుకున్నారు. కార్యక్రమాన్ని దేశించి పెమ్మసాని పెమసాని మాట్లాడుతూ గుంటూరు జిజిహెచ్ ద్వారా గుంటూరు జిల్లాతో పాటు బాపట్ల పలనాడు తదితర జిల్లాల నుంచి ప్రజలు వచ్చి చికిత్స చేయించుకుంటూ ఉంటారు. ఇక్కడ నెలకు 350 కి పైగా ఆర్తో సర్జరీ జరుగుతూ ఉంటాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడ ఉన్న సముదాయాలు భవనాలు ఎక్కడ నిరుపయోగ పరిస్థితుల్లో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే నసీర్ మేము షఫీ సంప్రదించగా అయినా తక్షణమే స్పందించారు. వారి దగ్గరుండి నిర్మాణ బాధ్యతలను కూడా చూసుకుంటామని చెప్పి దాతలుగా ముందుకు రావడం నిజంగా గర్వించదగ్గ అంశం. ఇందులో 85 వార్డు బెడ్స్, 15 ఐసీయూ బెడ్లు, 2 ఆపరేషన్ థియేటర్లు, 5 వెయిట్ జోన్స్, ఒక ఫిజికల్ థెరపీ రూమ్ తదితర సౌకర్యాలు ఈ నిర్మాణం ద్వారా ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. సుమారు ఒక నెలలో పనులు ప్రారంభించి రాబోయే 18 నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురాబోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో దాదాపు రూ. 82 కోట్ల విలువైన సౌకర్యాలను సిఎస్ఆర్ నిధుల, ప్రభుత్వ నిధుల ద్వారా జిజిహెచ్ కు అందించాం. ఇవే కాకుండా మరిన్ని సౌకర్యాలను నిర్మాణాలను జి జి హెచ్ కు తీసుకురాబోతున్నాం. సహకరించిన, సహకరిస్తున్న అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గుంటూరు పార్లమెంటు సభ్యునిగా కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి పెమ్మసాని జిజిహెచ్ అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా కృషి చేస్తున్నారు.బొంగరాల బీడు అభివృద్ధి కి, ఎం సి హెచ్ బ్లాక్ నిర్మాణానికి గానీ తప్పకుండా ఈ జిల్లా నిర్మాణాలకు సౌకర్యాలకు కృషి చేస్తున్నారు. మహిళా, శిశు ప్రసూతి బ్లాక్ నిమిత్తం అవసరమైన ఎక్విప్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించుకోవడంలో కృతమయ్యాము. జి జి హెచ్ 1, రాష్ట్ర వైద్య శాఖ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి సతీష్ కుమార్ యాదవ్ కి వైద్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆటో కేర్ బ్లాక్ నిర్మాణానికి సహకరిస్తున్న షఫీక్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కార్యక్రమంలో దాతలు డెక్కన్ టొబాకో కంపెనీ అధినేత షఫీక్ ఖాన్, జి జి హెచ్ సూపరింటెండెంట్ యశస్వి రమణ, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, జీడిఎంఎస్ చైర్మన్ వద్రన్ హరిబాబు, జనసేన గుంటూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, కార్పొరేటర్ సమతా, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత, సమాజం మధ్య నర్సింగ్ విద్యార్థులే వారధి – సీబీసీ ఏడీ రమేష్ చంద్ర



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ – 2025 కార్యక్రమాన్ని గుంటూరులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. రమేష్ చంద్ర, స్వచ్ఛత, సమాజం మధ్య వారధిగా ఉండాలని నర్సింగ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భారత్ బహిరంగ మల విసర్జనరహిత (ఓ డి ఏఫ్) దేశంగా అవతరించడంలో గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు,ఆంగన్వాడీ సిబ్బంది చేసిన కృషి కీలకమని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛతా లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్య వృత్తి నిపుణులు మార్పు దూతలుగా వ్యవహరించి, స్థానిక భాగస్వాములతో సమన్వయం సాధించాలని ఆయన సూచించారు. పారిశుధ్య మౌలిక వసతుల అభివృద్ధి, అవగాహన పెంపుతో పాటు, వ్యర్థ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, స్థిరత్వం, లింగసున్నిత పారిశుధ్య – ఆరోగ్య అంశాలలో ఇంకా మెరుగు పరచవలసిన అంశాలను గుర్తించి, స్థానిక అధికారులతో కలిసి స్వచ్ఛత, సమాజ గౌరవాన్ని పెంచడంలో కృషి చేయాలని రమేష్ చంద్ర కోరారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వేమూరి వసుంధర మాట్లాడుతూ తరగతి గదులు, హాస్టళ్లలో, కళాశాల ఆవరణ పరిసరాలలో పరిశుభ్రత, ఆరోగ్యకర వాతావరణం కోసం చేపట్టిన చర్యలను వివరించారు. గుంటూరులో రెండు రోజులపాటు సాగిన స్వచ్ఛతా ప్రచారంలో భాగంగా, సీబీసీ గురువారం లామ్లోని పాటిబండ్ల సీతారామయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, స్వచ్ఛతా ప్రతిజ్ఞ, అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాలను నిర్వహించింది. చదువులో ప్రతిభ, స్వచ్ఛతా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు సీబీసీ బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేసింది. విద్యార్థులు స్వచ్ఛతా ప్రతిజ్ఞతో పాటు తమ విద్యాసంస్థ ప్రాంగణంలో మొక్కలు నాటారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2 నుండి ప్రారంభమైన స్వచ్ఛతా హీ సేవా – 2025 కార్యక్రమాల క్రమంలో, సీబీసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలు, సంస్థల్లో దాదాపు 30 కార్యక్రమాలను నిర్వహించి వేలాది మంది విద్యార్థులకు స్వచ్ఛత అవగాహన కల్పించింది. నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ ఎస్) యూనిట్లు, మేరా యువ భారత్ వాలంటీర్లు కూడా ఈ కార్యక్రమాలలో పాలుపంచు కున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదికి పైగా కళా బృందాలు కూడా సాంస్కృతిక కార్యక్రమాలతో స్వచ్ఛతే సేవ – 2025 సందేశాన్ని ప్రభావంతంగా ప్రజలలోకి తీసుకెళ్లడానికి కృషి చేశారు.



# సామాజిక మాధ్యమాలను సక్రమంగా ఉపయోగించాలి - ఎస్పీ వకుల్ జిందల్



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** సామాజిక మాధ్యమాలను సరైన మార్గంలో ఉపయోగించాలనే అవగాహన కల్పించడమే ఈ నోటీసుల జారీ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాట్సాప్ గ్రూపు ముఖ్య ఉద్దేశం, అడ్మిన్ వివరాలు, గ్రూపులో ఎంత మంది సభ్యులు ఉంటారు?, వారి గురించి, గ్రూపులో ప్రచారం అవుతున్న సమాచారం గురించి గ్రూపు అడ్మిన్ కి అవగాహన ఉందా? అనే వివరాలను అడగడం జరిగింది. కేవలం పైన పేర్కొన్న సమాచారాన్ని తెలుసుకోవడానికే తప్ప ఎవరినీ కట్టడి చేయడం, భయపెట్టడం లేదా బెదిరించడం కోసం కాదని గ్రూపుల అడ్మిన్లు అర్థం చేసుకోవాలి. అందరూ సోషల్ మీడియాల పట్ల సరైన అవగాహనతో వ్యవహరించాలనీ ముందస్తు జాగ్రత్తలు చెప్పడానికి మాత్రమే నోటీసులు ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో, ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో వస్తున్న వార్తల నిజానిజాలను పరిశీలించి, ధృవీకరించిన సమాచారాన్నే పంచుకోవాలని సూచిస్తున్నామన్నారు. సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేయకుండా, సన్మార్గంలో ఉపయోగించడం ద్వారా సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా అపోహలకు దారితీసే పోస్టుల వల్ల సమాజంలో ఎటువంటి అలజడులు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లు ఈ నోటీసుల సారాంశాన్ని అర్థం చేసుకుని, పోలీసులు చేపడుతున్న చర్యలకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎస్పీ వకుల్ జిందల్, విజ్ఞప్తి చేశారు.

# గిరిజన బాలికలకు కంప్యూటర్ కోర్సులు నేర్పించండి : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** నరసరావు పేట పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు కంప్యూటర్ కోర్సులు నేర్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. వసతితో పాటూ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందేలా నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. 15 రోజుల జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకల నేపథ్యంలో స్థానిక బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వసతి గృహంలో ఆర్వో ప్లాంటు, మెస్, వంటగదిని పరిశీలించారు. వసతి గృహంలో కొబ్బరి, వేప మొక్కలు నాటారు. స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన హక్కుల పోరాట వీరుడు బిర్సా ముండా స్మృతిలో నిర్వహించే 15 రోజుల వేడుకలలో వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు చేసుకోకుండా, బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి దాసరి అమర్ సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో సీసీ రోడ్డు ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని 15వ వార్డు పాటిమీద బజార్ ప్రాంతంలో రూ.8 లక్షల పైగా వ్యయంతో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డును ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న జివి ఆంజనేయులు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల పురోగతికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి వార్డులోనూ అవసరాలను గుర్తించి, దశలవారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల వసతులతో నగరాన్ని సవ్యంగా అభివృద్ధి చేస్తున్నాము" అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, అభివృద్ధి పనులు నియోజకవర్గం అంతటా వేగవంతంగా కొనసాగుతాయని చీఫ్ విప్ జీవీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పట్టణ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వి.ఐ.టి-ఏ.పి విశ్వవిద్యాలయంలో ఘనంగా 5వ స్నాతకోత్సవం






**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** అమరావతిలోని విఐటి-ఏపి విశ్వవిద్యాలయ 5వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ ఎన్.వి.రమణ (సుప్రీం కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి), గౌరవ అతిథిగా రాజీవ్ వర్మ (సీనియర్ డైరెక్టర్, శ్యాంసంగ్ ఎలక్ట్రానిక్స్, బెంగుళూరు) హాజరయ్యారు. విఐటి విశ్వవిద్యాలయ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ జి విశ్వనాథన్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి జస్టిస్ ఎన్.వి.రమణ (సుప్రీం కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి) మాట్లాడుతూ విఐటి-ఏపి విశ్వవిద్యాలయ విద్యార్థులుగా, దేశ నిర్మాణం మరియు అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని విద్యార్థులను కోరారు. ఈ ఐదవ స్నాతకోత్సవంలో పట్టభద్రులయిన విద్యార్థులను అభినందించారు. విఐటి-ఏపి విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న అనేక నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో జూనియర్ కళాశాలలో చదివి మొదటి స్థానంలో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ఉచిత విద్య, వసతి సౌకర్యాలను అందించే స్టార్స్ పథకం చాలా గొప్ప కార్యక్రమమని తెలియచేసారు. గౌరవ అతిథి రాజీవ్ వర్మ (సీనియర్ డైరెక్టర్, శ్యాంసంగ్ ఎలక్ట్రానిక్స్, బెంగుళూరు) మాట్లాడుతూ కష్టపడి, అంకితభావంతో పని చేసే విద్యార్థులు సవాళ్లు, సమస్యలు ఎదురైనా వాటి నుండి తమ విజయాలకు బాటలు వేసుకొని జీవితంలో అభివృద్ధి చెందుతారని, స్నాతకోత్సవం అనేది అంతం కాదని అది నిరంతర అభ్యాసానికి నాంది అని తెలియచేసారు. విఐటి ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డా॥ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ విఐటి-ఎపి విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విఐటి విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడం, భవిష్యత్ నాయకులను రూపొందించడంలో అంకితభావానికి కలిగి ఉందని అన్నారు. ఈ స్నాతకోత్సవం 2025 బ్యాచ్ విద్యార్థులు ప్రదర్శించిన కృషి, సంకల్పం మరియు స్థితిస్థాపకతకు స్నాతకోత్సవం నిదర్శనంగా నిలుస్తుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శంకర్ విశ్వనాథన్ (విఐటి వైస్ ప్రెసిడెంట్), డా॥జి.వి.సెల్వం (విఐటి వైస్ ప్రెసిడెంట్), డా॥ ఎస్.వి.కోటా రెడ్డి (విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్), డా॥ జగదీష్ చంద్ర ముదిగంటి (రిజిస్ట్రార్), డా॥ ఎన్.మధుసూధన రావు (డీన్, అకాడెమిక్స్), డా॥ ఖాదీర్ పాషా (డిప్యూటీ డైరెక్టర్, స్టూడెంట్ వెల్ఫేర్), విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో క్లాస్ అఫ్ 2025 చెందిన 3117 మంది పట్టభద్రులు డిగ్రీ పట్టాలను అందుకున్నారు. 28 మంది బంగారు పతకాలు మరియు 126 మంది ర్యాంకులు సాధించారు. ◆పి.హెచ్.డి - 114, ◆ఎం.టెక్(5 ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ ) - 72, ◆బి.టెక్ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ ఇతర స్పెషలైజేషన్స్ తో కలిపి - 2483, ◆ఎం.టెక్(విఎల్ఎస్ఐ)-15, ◆బి.టెక్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఇతర స్పెషలైజేషన్స్ తో కలిపి-180, ◆బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ ఇతర స్పెషలైజేషన్స్ తో కలిపి-43, ◆బిబిఏ-77, ◆బి.కామ్-5, ◆బి.ఎస్సి (డేటా సైన్స్)-22, ◆ఎం.ఎస్సి (కెమిస్ట్రీ)-8, ◆ఎం.ఎస్సి (డేటా సైన్స్)-56, ◆బి.ఎ.ఎల్.ఎల్.బి(ఆనర్స్)-13, ◆బి.బి.ఎ., ఎల్.ఎల్.బి(ఆనర్స్)-14, ◆బి.ఏ-15 మంది సాధించినారు.

# ఆదివాసీల స్వతంత్రానికే పోరాడిన ధీశాలి బిర్సా ముండా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జాతీయ గౌరవ దివాస్ శనివారం ఘనంగా జరిగింది. బిర్సా ముండా జయంతి సందర్భంగా గుంటూరులో గల గిరిజన సంక్షేమ కళాశాల ప్రాంగణంలో "జాతీయ గౌరవ దివాస్" గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. బిర్సా ముండా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఆదివాసీ స్వాతంత్ర్య పోరాటానికి జెండా పట్టిన ధీశాలి బిర్సా ముండా అన్నారు. చిన్న వయస్సు నుంచే బ్రిటీష్ పాలకులు, భూస్వాముల దోపిడీపై పోరాటం చేశారని చెప్పారు. "మన భూములు, మన జీవనం మన చేతుల్లోనే ఉండాలి" అని నిర్ణయించుకున్నారని తెలిపారు. బిర్సా ముండా ఆయుధాలను కాకుండా నమ్మకాన్ని, ఆత్మస్థైర్యాన్ని, ఆయుధాలుగా చేసుకున్నారని చెప్పారు. బిర్సా ముండాను ప్రజలు ప్రేమతో "ధర్తీ ఆభా" అని పిలిచేవారని తెలిపారు. బిర్సా ముండా ఆశయాలు, స్ఫూర్తిని తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు బిర్సా ముండా ఒక దిక్సూచి అని పేర్కొన్నారు. బిర్సా ముండా స్ఫూర్తితో యువత ధృడ సంకల్పంతో, పట్టుదలతో, కటపడే తత్వంతో ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.